



Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com






ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 604 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర 05 శుక్రవారం డిసెంబర్2025 పేజీలు : 4 వెల : అమూల్యం


## బద్ధాలకు అంబాసిడర్ జగన్ రెడ్డి

## మంత్రి అచ్చెన్నాయుడు ఫైర్

మాజీ ముఖ్యమంత్రి జగన్ పై రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్‌ను 'అబద్ధాల అంబాసిడర్' అని అభివర్ణించిన ఆయన, రైతు సంక్షేమంపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. జగన్ ప్రభుత్వంపై చేస్తున్న నీచ ఆరోపణలు, ఆయన ఐదేళ్ల అబద్ధపు పాలనపై ఆయనే బురద చల్లుకున్నట్లు ఉందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు స్పందిస్తూ, "జగన్ ఐదేళ్ల మోసపూరిత పాలనలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగింది. రూ. 1,674 కోట్ల ధాన్యం బకాయిలు పెట్టి రైతుల హక్కులను తాకట్టు పెట్టారు. కష్టకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. ఆయన హయాంలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం చెల్లించడంలో కూడా విఫలమయ్యారు" అని ఆరోపించారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. "మేము అధికారంలోకి రాగానే ధాన్యం బకాయిలను, రైతు ఆత్మహత్యల పరిహారాన్ని వెంటనే చెల్లించి బాధిత కుటుంబాలకు



భరోసా ఇచ్చాం. కేవలం 18 నెలల్లోనే మద్దతు ధరల కోసం రైతుల కోసం రూ. 800 కోట్లు ఖర్చు చేసి అండగా నిలిచాం. రైతును రాజుగా చేసింది ఎవరో ప్రజలకు స్పష్టంగా తెలుసు" అని వివరించారు. జగన్ అబద్ధాలు, తమ ప్రభుత్వ వాస్తవాలపై బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, దమ్ముంటే రావాలని జగన్‌కు అచ్చెన్న సవాల్ విసిరారు.

## తెలంగాణలో 'అఖండ 2' టికెట్ ధరల పెంపు




నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన 'అఖండ 2' చిత్రానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సినిమా టికెట్ ధరలను పెంచుకునేందుకు చిత్ర నిర్మాతలకు అనుమతి ఇస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం సింగిల్ స్క్రీన్ థియేటర్లలో జీఎస్టీతో కలిపి టికెట్‌పై అదనంగా రూ. 50, మల్టీప్లెక్స్‌లలో రూ. 100 వరకు పెంచుకునేందుకు వెసులుబాటు కల్పించారు. అయితే, పెంచిన ఈ ధరలు సినిమా విడుదలైన తొలి మూడు రోజులు మాత్రమే అమల్లో ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. అలాగే బాలకృష్ణ అభిమానుల కోసం ప్రత్యేకంగా ఒక ప్రీమియర్ షోను ప్రదర్శించడానికి కూడా ప్రభుత్వం అనుమతించింది. ఇవాళ రాత్రి 8 గంటలకు ఈ స్పెషల్ షోను ప్రదర్శించనున్నారు. ఈ ప్రత్యేక షో కోసం టికెట్ ధరను జీఎస్టీతో కలిపి రూ. 600గా నిర్ణయించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ భారీ చిత్రం రేపు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజా ప్రభుత్వ అనుమతితో సినిమా విడుదల సమయంలో టికెట్ ధరలు పెరగనున్నాయి.

## పదవిని అలంకారంగా కాకుండా బాధ్యతగానే భావిస్తా

**-చిత్తూరు జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటన -కూటమి నేతలు, కార్యకర్తలతో సమావేశం**

**-తన పేషీలోని అధికారులు కూడా సేవా దృక్పథం ఉన్నవారేనన్న పవన్**

**-మినీ కలెక్టరేట్లు, ప్రమోషన్లు వంటి మంచి ఆలోచనలు చేస్తున్నారని వెల్లడి**

**-క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే ప్రజలు నాయకుడిగా అంగీకరిస్తారని స్పష్టీకరణ**



తన పేషీలో పనిచేస్తున్న అధికారులు కూడా సమాజానికి ఏదైనా చేయాలనే తపన ఉన్నవారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అదృష్టవశాత్తు తనకు అలాంటి మంచి అధికారులు లభించారని ఆయన ప్రశంసించారు. చిత్తూరు పర్యటనలో భాగంగా కూటమి నేతలు, కార్యకర్తలతో జరిగిన సమావేశంలో పవన్ కల్యాణ్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నా పేషీలోని అధికారులు సమాజ హితం కోరేవారు. సుమారు పదివేల మందికి ప్రమోషన్లు ఆగిపోయిన విషయాన్ని, ప్రతి డివిజన్‌లో మినీ కలెక్టరేట్లు ఏర్పాటు చేస్తే ప్రజలకు సేవలు మరింత చేరువవుతాయనే ఆలోచనలను వారు నాతో పంచుకున్నారు. ఇలాంటి మంచి ఆలోచనలు కలిగిన బృందం నాతో ఉండటం సంతోషంగా ఉంది" అని తెలిపారు. రాజకీయాల్లో గుర్తింపు అనేది కష్టాన్ని బట్టి వస్తుందని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. "క్షేత్రస్థాయిలో నిలబడి పనిచేయకుండా ప్రజలు ఎవరినీ నాయకుడిగా ఆమోదించరు. నేను గుర్తింపు కోసమో, పదవుల కోసమో పాకులాడలేదు. కేవలం ప్రజల కోసం పనిచేశాను. చినుకులను ఇవ్వడం వర్షం గుణం, అలాగే నిస్సహాయులకు అండగా నిలబడటం నాయకుడి లక్షణం. నేను నమ్మే సిద్ధాంతం అదే" అని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రయాణంలో పదవి వస్తే దాన్ని అలంకారంగా కాకుండా ఒక బాధ్యతగా స్వీకరిస్తానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.







# కావలిలో డివిజిటల్ డెవలప్మెంట్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి..





కావలి,

పరిపాలన సౌలభ్యం కోసం కావలిలో తాత్కాలిక డివిజనల్ అభివృద్ధి కార్యాలయం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో అధికారులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

పది మండలాల అభివృద్ధి పనుల పర్యవేక్షణ ఈ కార్యాలయం ద్వారానే జరుగుతుంది..ఎమ్మెల్యే

కావలిలో నూతన కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.50 కోట్లు మంజూరైందని, ప్రత్యేకంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

కావలిలో పరిపాలన సౌలభ్యం కోసమే తాత్కాలిక డివిజనల్ అభివృద్ధి కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణం 30వ వార్డులోని మున్సిపల్ కార్యాలయం పక్కన గురువారం డిఎల్డిఏ (డివిజనల్ లెవల్ డవలప్మెంట్ ఆఫీస్) కార్యాలయాన్ని అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రారంభించారు...ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారిని



వార్డు నాయకులు,అధికారులు ఘనంగా స్వాగతం పలికారు... అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ డవలప్మెంట్ అధికారి కార్యాలయాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వర్చువల్ విధానంలో చిత్తూరు జిల్లా నుంచి ప్రారంభించారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ%--డిప్యూటీ సీఎం పవన్



కళ్యాణ్ గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను పర్యవేక్షించేందుకు, నిధులను వేగంగా మంజూరు చేయడానికి ఈ కొత్త డివిజనల్ అభివృద్ధి కార్యాలయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కావలిలో నూతన భవన నిర్మాణానికి కావలసిన స్థలం కూడా కేటాయించామని చెప్పారు...ఇకపై మండల గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల కోసం జిల్లా సీఈఓ వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని, కావలి కేంద్రంగా పది మండలాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు ఈ కార్యాలయం ద్వారానే పర్యవేక్షించబడతాయని వివరించారు. కొత్త కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 2 కోట్లు 50 లక్షలు ఇప్పటికే ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు..ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కావలి ఆర్డిఓ వంశీకృష్ణ,మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్,%ణఱ%విజయ్ కుమార్,కావలి ఎంపీడీవో శ్రీదేవి, పలు శాఖల అధికారులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి చంద్రబాబు భరోసా

**- సీఎం రిలీఫ్ ఫండ్ కు భారీగా నిధుల కేటాయింపు**

**- ఆర్థిక ఇబ్బందులున్నా ప్రజారోగ్యం వైపే మొగ్గు**

**-కందుకూరు నియోజకవర్గం లో ఇప్పటివరకు 879 మందికి సాయం -ఎమ్మెల్యే నాగేశ్వరరావు**

**-తాజాగా 64 మందికి 45 లక్ష రూపాయల చెక్కులు పంపిణీ**





కందుకూరు

కందుకూరు, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు 64 మంది బాధితులకు 45 లక్షల రూపాయలు విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మరియు ఎల్ఓసి లను స్వయంగా బాధితులకు అందజేశారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు 26వ విడతగా సీఎంఆర్ఎఫ్ మరియు ఎల్ ఓ సి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 19 నెలల్లోనే 879 మంది బాధితులకు 7కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ మరియు ఎల్ఓసి చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు.రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఏవైనా అనారోగ్య సమస్యలు ఉంటే ఎంత పెద్ద మొత్తంలో అయినా ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉందని, ప్రజల ఆరోగ్యం కొరకు త్వరలో ప్రతి కుటుంబానికి 20 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కల్పించే విధంగా చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి మరియు సంక్షేమంతో పాటు ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎవరైనా ఆరోగ్యం బాగో లేక ఆరోగ్య శ్రీ పరిధిలో రాని జబ్బులకు వైద్యం చేయించుకుంటే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తూ వారి కుటుంబాలకు అండగా ఉంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరియు కూటమి పార్టీ నేతలకు కందుకూరు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.

అభివృద్ధి మరియు సంక్షేమానికి సమప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ 90 శాతం అమలు చేశామన్నారు.





తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో భాగంగా, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈరోజు డివిజన్ అభివృద్ధి కార్యాలయాలను ప్రారంభించారని చెప్పారు. కందుకూరు నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో కలిపినందుకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడంలో భాగంగా, నిన్న కందుకూరులో జరిగిన ర్యాలీకి తరలివచ్చిన వేలాదిమందికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

గుడ్లూరు మండలం 13 మంది లబ్ధిదారులు 8.16 రూపాయలు

కందుకూరు మండలం 12 మంది లబ్ధిదారులు 9.85 లక్షల రూపాయలు కందుకూరు పట్టణం 15 మంది లబ్ధిదారులు 7.43 లక్షల రూపాయలు

లింగసముద్రం మండలం 8 మంది లబ్ధిదారులు 4.61 లక్షలు రూపాయలు..

ఉలవపాడు మండలం 7 మంది లబ్ధిదారులు 7.10 లక్షల రూపాయలు

వలేటివారిపాలెం మండలం 9 మంది లబ్ధిదారులు 7.86 లక్షల రూపాయలు మొత్తం 64 మంది లబ్ధిదారులు 45.03 లక్షల రూపాయల విలువగల ఎల్ఓసిలు మరియు చెక్కులను అందజేయడం



జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరియు యువ నాయకులు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, నాదేళ్ల వెంకట రమణయ్య, రావుల రవి మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..



# ఎట్టకేలకు దళితుల స్మశానవాటిక రహదారికి గ్రీన్ సిగ్నల్

**- ఎమ్మెల్యే ఉగ్ర చొరవతో రైతులు అంగీకారం..**

వెలిగండ్ల, అమరావతి జ్యోతి:

కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి చొరవతో స్థానిక ఎమ్మార్వో వాసుకి సమస్యను గురించి తెలియపరచడం జరిగిందని ఎప్పటినుంచో నానుతున్న ఇమ్మడి చెరువు స్మశాన వాటిక రహదారిని ఎన్నో ఏళ్ల నుండి పరిష్కారం కానీ సమస్య వీరి సహకారంతో పరిష్కారం అవ్వటం చాలా సంతోషకరమని కనిగిరి నియోజకవర్గ ఎంఆర్ పిఎస్ ఉపాధ్యక్షులు జేపీ రాజు మాదిగ అన్నారు. ఆయన మాట్లాడుతూ, ఎమ్మార్వోకి అర్జీ ఇవ్వగా ఆయన ఈరోజు భూమి కొలతలసర్వేర్ ని పంపించడం సర్వే అయినా అనంతరం రైతులు మాదిగ కాలనీ నివాసులు ఇరువర్గాలు కూర్చొని





మాట్లాడుకుని ఎట్టకేలకు స్మశాన వాటిక రహదారికి దారి ఇచ్చే విధంగా రైతులు ఒప్పుకోవటం చాలా సంతోషకరమైన విషయమని అదే విధంగా స్థానిక ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి, వెలిగండ్ల మండల ఎమ్మార్వో కి,రైతులకు, ఇమ్మడి చెరువు ఎస్సీ మాదిగ కాలనీ నివాసులు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తరపున, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తరపున అభినందనలు తెలియజేశారు.

# ఆనందరావు మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన అభయం సేవకులు



కావలి, అమరావతి జ్యోతి

గురువారంరోజు ఉదయం 10 గంటలకు టంగుటూరివారి బజారులో కృష్ణంకమలాకర్ వారి మిద్దెపైన నివాసంఉండే ఎలక్ట్రిషన్ పని చేసే ఆనందరావు చనిపోవడంజరిగింది.వారికి బంధు వర్గం ఎవ్వరు లేనందున ఆ ఇంటి ఓనర్ కమలాకర్ అభ్యర్థన మేరకు అభయంసేవకులు ఈవీఎస్ ఇలింద్రవెంకటేశ్వర్లు మరియు నూనే మోహన్ ఆనందరావు కు అభయం స్వచ్ఛంధ సంస్థ వారు సొంత నిధులతో శాస్త్రం ప్రకారం అంతిమక్రియలు నిర్వహించటం జరిగింది.ఈ విషయం తెలుకొన్న టంగుటూరి బజార్ ప్రజలు అభయం సేవకులను అభిన%శీ%ధించారు.



# మిషనరీ స్కూళ్లలో చదువుకోవడం వల్లే క్రీస్తు బోధనలు తెలిసాయి

తిరుపతి డిసెంబర్ 4,

క్రిస్మస్ సంబరాల్లో భాగంగా జీసస్ వర్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నాలుగవ రోజు క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం కమిషనర్ ఆఫ్ పోలీస్ శంకబ్రాతభగ్ని ఐపీఎస్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ఆయన ప్రసంగిస్తూ చిన్నప్పుడు నుండి మిషనరీ స్కూల్లో చదువుకున్నారని నా సతీమణి కూడా మిషనరీ స్కూల్లో చదువుకోవడం వలన క్రీస్తు బోధనలు కొంతవరకు తెలుసుకోవడం జరిగిందని అన్నారు.అనంతరం డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ రూపొందించిన 2026 కాలమాన పట్టికను ఆవిష్కరించారు.బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ప్రసంగిస్తూ నీ పుట్టుక నా పుట్టుక యాదృచ్ఛిక మని అంటే అనుకోకుండా జరిగినదని, క్రీస్తు యేసు పుట్టుక అటువంటిది కాదని ఆయన పుట్టక మునుపే కొన్ని వందల వేల సంవత్సరాల క్రితమే లేఖనాల్లో ఆయన ఎక్కడ పుడతాడు,ఎప్పుడు పుడతాడు,ఆయనకి ఏమని పేరు పెడతారు అనేటటువంటి విషయాలు చాలా స్పష్టంగా ముందే వ్రాయబడ్డాయని తెలిపారు.కార్యక్రమంలో బిషప్ సుదర్శన్ రావు, రెవరెండ్ తేజ, రెవరెండ్ ఆశీర్వాదం, రెవరెండ్ రమణ,సోనీ ఐజాక్ తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

### - భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్

సూర్యాపేట, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 04 : సూర్యాపేట జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి అని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేస్తూ... సంఘం నేతలతో కలిసి కళ్లకు నల్లగంతులు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. అవినీతిపై విచారణ జరపకుంటే తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని తెలిపారు. సూర్యాపేట జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. చివ్వెంల మండల పరిధిలోని గుంపుల గ్రామంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి ఈదయ్యబాబు ఆధ్వర్యంలో జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ కళ్లకు నల్లగంతుల కట్టుకొని నిరసన తెలిపిన అనంతరం భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. సూర్యాపేట జిల్లాలో ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖలో 2018 నుంచి నేటి వరకు అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా వికలాంగుల పరికరాలకు సంబంధించిన విషయంలోనూ, వికలాంగుల బ్యాంకు రుణాల ఎంపికలోను అనేక అవినీతి అక్రమాలు జరిగాయని, వీటిపై వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు సమగ్రమైన విచారణ జరపాలన్నారు. ముఖ్యంగా వికలాంగుల వివాహ ప్రోత్సాహ బహుమతుల ఎంపికలోను, త్రీ వీలర్ మోటార్ వెహికల్ వాహనాల ఎంపికలోను కొందరు అధికారులు అర్హులైన వికలాంగులను సైతం పక్కన పెట్టి వారికి ముడుపులు చెల్లించిన వారికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి అర్హులైన వికలాంగులకు తీరని అన్యాయం చేశారని ఇట్టి విషయంపై 2018 నుంచి జరిగిన వాహనాల పంపిణీ మరియు బ్యాంకు రుణాల మంజూరిపై



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ త్వరలోనే తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఎదుట భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి విచారణ జరిపించేంతవరకు దీక్షను కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి ఈదయ్యబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు మున్న మధుయాదవ్, మండల సీనియర్ నాయకులు కొల్లూరి నాగరాజు, ఆవుల వెంకటలక్ష్మి, కీసర సక్కుబాయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# జే.కొత్తూరు కనకదుర్గమ్మ అమ్మవారి జాతర మహోత్సవములకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఆహ్వానం

### - ఈ నెల 6వ తేదీ శనివారం రాత్రి జాతర, 7వ తేదీ ఆదివారం ఉదయం నుండి తీర్థం - చైర్మన్ నకిరెడ్డి శివ

జగ్గంపేట, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 04 : స్థానిక రావులమ్మనగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జగ్గంపేట మండలం జే.కొత్తూరు గ్రామదేవత కనకదుర్గ అమ్మవారి 40వ జాతర మహోత్సవములకు జగ్గంపేట శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూకి ఆలయ కమిటీ చైర్మన్ నకిరెడ్డి శివ, గ్రామ అఖిలపక్ష నాయకులు ఆహ్వాన పత్రం అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ డిసెంబర్ 6వ తేదీ శనివారం రాత్రి 7 గంటల నుండి అమ్మవారి ఆలయం వద్ద వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్య ప్రదర్శనలతో కనులు మిరిమిట్లు గోలిపే బాణాసంచా కాల్పులతో, విద్యుత్ దీపాలంకరణతో అతి వైభవంగా అమ్మవారి జాతర జరిపించబడుతుందని, ఏడవ తేదీ ఆదివారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అమ్మవారి ఆలయం వద్ద అతి వైభవంగా తీర్థం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ఆహ్వానించేందుకు వచ్చామని, ఈ చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ అమ్మవారికి కానుకలు, ముడుపులు, మొక్కుబడులు చెల్లించుకుని కనకదుర్గ అమ్మవారి కృపకు పాత్రులవుతారని శివ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు చింతల కన్నారావు, సర్పంచ్ నకిరేడ్డి నాగేశ్వరరావు, ఎంపీటీసీ మడగల పెద్దకాపు, కేశిరెడ్డి శ్రీను, గంటా ఫకీర్, బద్ది సురేష్, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు నకిరెడ్డి సూర్యవతి, నరిసే కృష్ణార్జున, అడపా తాతాజీ, అడపా అబ్బాయి, దంటా కామరాజు, చల్ల బాబి తదితరులు పాల్గొన్నారు.

### తుగ్గలి మండలం లింగనేమి దొడ్డి తిమ్మ గురుస్వామి జాతరలో రాతి దూలపు పోటీలను ప్రారంభించిన పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యాంబాబు....

పత్తికొండ

తుగ్గలి:తుగ్గలి మండల లింగనేమిదొడ్డి గ్రామ జాతరలో తిమ్మగురు స్వామి%-%మునిరంగ స్వాముల ఆశీస్సులతో బండలాగు పోటీలను ఎమ్మెల్యే శ్యామ్‌కుమార్ గారు ప్రారంభించారు. సాంస్కృతిక సంప్రదాయాల పరిరక్షణకు, ప్రాంతీయ ఉత్సవాల అభివృద్ధికి తన కట్టుబాటును మరోసారి చాటుతూ, భక్తులు, స్థానిక నాయకులు, నిర్వాహకులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రజలతో మమేకమై, ప్రతి కార్యక్రమంలో ప్రజాసన్నిహిత నాయకత్వాన్ని ప్రదర్శించిన ఆయన సందర్శన జాతర వేడుకలకు మరింత విశిష్టతను తీసుకొచ్చింది ఈ జాతర కార్యక్రమంలో టిడిపి నాయకులు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ కార్యకర్త హేమంత్ కు నివాళులు అర్పించిన టీడీపీ నాయకులు

డిసెంబర్ 03:-

కౌతాళం మండలం కుంటనహాళ్ గ్రామానికి చెందిన హేమంత్ భౌతికకాయానికి మంత్రాలయం టిడిపి ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి తనయులు టిడిపి యువ నాయకుడు ఎన్. రాకేష్ రెడ్డి కౌతాళం మండల అధ్యక్షులు సురేష్ నాయుడు, సతీష్ నాయుడు హాజరై నివాళులు అర్పించారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకుని, ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి కుటుంబానికి అండగా ఉంటారని హామీ ఇచ్చి ఎన్. రాకేష్ రెడ్డి తగిన ఆర్థిక సహాయం అందించారు. పార్టీ కి హేమంత్ సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయిని ఆయన కుటుంబం ధైర్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించారు.

# ఘనంగా ఘంటసాల 103 వజయంతి మహోత్సవము.

రేపల్లె రాయలసీమ వర్షం న్యూస్ ప్రతినిధి. 04.12.25 భట్టిప్రోలు మండల కేంద్రమైన భట్టిప్రోలు బౌద్ధ స్తూపం ఎదుట మినీ ట్యాంక్ బండపై గల విగ్రహాలలో ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహానికి 103వ జయంతిసందర్భముగా వివేకానంద విగ్రహ సాధన కమిటీ నిర్వాహకులు బండారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు. ముందుగా వంగర చలమయ్య సిద్ధాంతి పూలమాల వేసి పుష్పాలతో పూజ హారతులందించారు. ఈ సందర్భముగా విదేశీ యానం చేసి స్వదేశానికి విచ్చేసిన గొరిపర్తి బోసు, బండారు శ్రీనివాస రావు,మరో పలువురిని దుశ్శాలువాల తో పూల మాలల తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముద్దా లీలా మోహన రావు బొలిశెట్టి శ్రీ నివాస రావు,చందలూరి రామ కోటేశ్వరరావు,కటకం సాంబశివ రావు, జొన్నాదుల రామాంజనీయలు, కౌతరపు పార్థసారధి, కొన్నిపాటి చిదంబర రావు. తిరువీధుల బుల్లిబ్బాయి,ఆకురాతి హనుమంతరావు, వంగరనాగేశ్వరావు. చెన్నా వెంకట ఉమా మహేశ్వరావు,ఒగ్గి నాగ రాజా,చల్లా శ్రీనివాసరావు . పసుపులేటి శివ రామ ప్రసాద్. బూరెల రాంప్రసాద్.రావూరి సత్యన్నారాయణ మూర్తి.కటకం సాంబశివరావు, వేల్పూరు శ్రీనివాస రావు పూలదండలు వేసి నారు.ఘంటసాల పాటల ఆలపించి ఘంటసాల అభిమానులు పాల్గొన్నారు.



# మహోన్నతమైన వ్యక్తి మాజీ సీఎం కొణిజేటి రోశయ్య : రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు

### - ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య వర్ధంతి వేడుకలు

జగ్గంపేట, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 04 : స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి వేడుకలు జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు), జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు ముఖ్యఅతిథిలుగా హాజరై కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొత్త కొండబాబు మాట్లాడుతూ ఆర్యవైశ్య కులంలో పుట్టి ఉమ్మడిఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఏకైక వ్యక్తి కీర్తిశేషులు రోశయ్య అని, ఆయన గవర్నర్ గా కూడా సేవలు అందించారన్నారు. ఆయన ఏ పదవి చేపడితే ఆ పదవికి ఎంతో వన్నె తెచ్చారని, ఆర్థిక మంత్రిగా 16 సార్లు శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆరు దశాబ్దాలు ప్రజాసేవ అందించారని, మంచి వ్యక్తిత్వం గల మహోన్నతమైన వ్యక్తి అని ఆయన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, బోండా నూకబాబు, కొత్త శ్రీరామకృష్ణ (రాము), చిత్రపు బాబు, బొండా వీరసత్య, వి.నాగసత్య, బొండాడ జగన్, పాబోలు స్వామి, కంచర్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా విద్యార్థినికి ఆర్థిక సహాయం



పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 04 : ఆర్థిక ఇబ్బందుల వల్ల విద్యార్థిని చదువు ఆటంకం కాకూడదనే సంకల్పంతో స్థానిక బొజ్జా వారి తోటలో వున్న లిటిల్ స్టార్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కార్యాలయంలో విద్యార్థినికి రూ.20 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు కరుణ్ రాజు (కామేశ్వరరావు) మాట్లాడతూ పిఠాపురం పట్టణంలోని స్థానిక మోహన్ నగర్ కు చెందిన ఎం.కళ్యాణి అనే బిఎస్సి నర్సింగ్ చదువుతున్న విద్యార్థిని చదువుకునేందుకు ఆర్థిక ఇబ్బంది పడుతుందని తమ ట్రస్ట్ దృష్టికి వచ్చిందన్నారు. దాంతో తమకు తెలిసిన ఎన్.రమ్య, చంటి, దంపతుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్ళడంతో వారు స్పందించి విద్యార్థిని చదువుకు ఇబ్బంది కలాగకూడదని తమ వంతుగా రూ.15వేలు ఆర్థిక సాయాన్ని అందించటం జరిగిందని మరియు రూ.5వేలు దాతలు అందించారని మొత్తం రూ.20వేలు చెక్కును వారి చేతుల మీదుగా సదరు విద్యార్థినికి అందజేశామన్నారు. తమ ట్రస్ట్ తరపున ఇప్పటికే పలు అభివృద్ధి, చేయూత కార్యక్రమాలు చేస్తున్నామని, భవిష్యత్తులో ట్రస్టు ద్వారా మరింత మందికి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇటువంటి పేద విద్యార్ధులకు సహాయం చేయదలచిన వారు తమ ట్రస్టుని సంప్రదించవచ్చు అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు గౌరవ అధ్యక్షురాలు టి.రాధ, ట్రస్టు సభ్యులు టి.కృపారాణి, ట్రస్టు డైరెక్టర్ టి.బ్యూలా గ్రేస్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# తణుకులో ఘనంగా జరిగిన ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి

తణుకు, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 04 : తెలుగువారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా గాయకుడు "గాన గంధర్వుడు" పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు అని రాష్ట్ర చేనేత కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వావిలాల సరళాదేవి అన్నారు. ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి సందర్భంగా స్థానిక ఎన్.టి.ఆర్. మున్సిపల్ పార్కు వద్ద 2018వ సంవత్సరంలో వావిలాల రమేష్, వావిలాల సరళాదేవి దంపతులు ఏర్పాటు చేసిన "పద్మశ్రీ" ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహం వద్ద గురువారం ఉదయం జరిగిన జయంతి సమావేశానికి వావిలాల సరళాదేవి అధ్యక్షత



వహించి ప్రసంగించారు. ఘంటసాల వెంకటేశ్వరరావు నూట పదకొండు సినిమాలకు సంగీత దర్శకత్వం వహించి, అనేక వేల పాటలు, అనేక భాషల్లో పాడి సంగీత ప్రియులను అలరించారని వావిలాల సరళాదేవి వివరించారు. తొలుత "పద్మశ్రీ" ఘంటసాల విగ్రహానికి వావిలాల పవన్ కుమార్, ఘంటసాల అభిమానులు పుష్ప మాలలు అలంకరించగా, మరి కొంత మంది ఘంటసాల అభిమానులు పుష్పాలతో పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా స్థానిక ఇంపల్స్ జూనియర్ కళాశాల విద్యార్థినులు, వావిలాల సరళాదేవి, పప్పొప్పు విజయలక్ష్మి, కోట రామ ప్రసాద్, ఆర్.జి.భాస్కరరావు, ఎస్.దొరబాబు, కె.వినోద్ కుమార్ ప్రభృతులు ఘంటసాల పాటలతో అలరించారు. ప్రముఖ నాటక నటులు షణ్ముఖి ఆంజనేయరాజు కుమారులు, ప్రముఖ నాటక నటులు విజయ షణ్ముఖి ఘంటసాల వెంకటేశ్వరరావు పై పద్యాన్ని హృద్యంగా ఆలపించి అలరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు తాతపూడి మారుతీరావు, రిటైర్డ్ ఆంగ్ల భాష అధ్యాపకుడు, టీవీ మరియు సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కోట రామ ప్రసాద్, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ ఆకెళ్ళ సుబ్రహ్మణ్యం, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి ఆర్.జి.భాస్కరరావు, తణుకు లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, సినీ గేయ రచయిత్రి పప్పొప్పు విజయలక్ష్మి, ఆర్టిస్ట్ కళాంజలి రమణ, మునుకుట్ల ఉమా జ్యోతి, గాయకులు ఎస్.దొరబాబు, యం.శ్రీనివాస్, ఆర్టిస్ట్ నక్కా రామారావు ప్రభృతులు, ఘంటసాల అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు తమ అరవయ్యవ జన్మదినోత్సవం ఘంటసాల జన్మ దిన వేడుకల్లో మిత్రుల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా వావిలాల రమేష్, వావిలాల సరళాదేవి సౌజన్యంతో ఇంపల్స్ జూనియర్ కళాశాల విద్యార్థినులకు పెన్నులు, సమావేశానికి హాజరైన ఘంటసాల అభిమానులకు చాక్లెట్లు పంచి పెట్టారు.




# నూటొక్క జిల్లాల అందగాడు నూతన్ ప్రసాద్



నూటొక్క జిల్లాల అందగాడుగా ప్రసిద్ధి చెందిన నూతన్ ప్రసాద్ (డిసెంబర్ 12, 1945 – మార్చి 30, 2011) అసలు పేరు తడినాధ వరప్రసాద్. 1970, 80 పడుల్లో తెలుగు సినిమా రంగములో ప్రసిద్ధి చెందిన హాస్య నటుడు, ప్రతినాయకుడు.

– జీవిత విషయాలు :

నూతన్ ప్రసాద్ 1945, డిసెంబర్ 12న కృష్ణా జిల్లా కైకలూరులో జన్మించాడు. బందరులో ఐటిఐ చదివిన ప్రసాద్, నాగార్జునసాగర్, హైదరాబాదులో ఉద్యోగాలు చేశాడు.

– నాటకరంగ ప్రస్థానం :

ఎచ్ఎఎల్ లో ఉద్యోగం చేస్తున్న సమయంలో రంగస్థల నటుడు, దర్శకుడైన భాను ప్రకాష్ పరిచయం అయ్యాడు. భాను ప్రకాష్ స్థాపించిన 'కళారాధన' సంస్థ తరపున ప్రదర్శించిన 'వలయం', 'గాలివాన', 'కెరటాలు' వంటి నాటకాలు ద్వారా నూతన్ ప్రసాద్ నాటకరంగానికి పరిచయమయ్యాడు. ఎ.ఆర్.కృష్ణ దర్శకత్వంలో మాలపల్లి 101 సార్లు ప్రదర్శించాడు.

**– సినిమారంగం :**

1973 లో తన ఉద్యోగానికి రాజీనామా చేసి అక్కినేని నాగేశ్వరరావు నటించిన అందాల రాముడు చిత్రంతో చిత్రరంగ ప్రవేశము చేశాడు. ఆ తరువాత నీడలేని ఆడది మొదలైన చిత్రాలలో నటించినా, ఈయనకు తొలి గుర్తింపు ముత్యాల ముగ్గు చిత్రంలో రావుగోపాలరావుతో పాటు ప్రతినాయకునిగా నటించడముతో వచ్చింది. ఈ చిత్రము విజయముతో తదుపరి అనేక చిత్రాలలో ప్రతినాయకుని పాత్రలు వచ్చాయి. అవన్నీ ఈయన తనదైన శైలిలో పోషించాడు. ఈయన తనదైన శైలిలో పలికే సంభాషణలతో ప్రతినాయక పాత్రలకు హాస్యవన్నె లద్దారు. అనేక చిత్రాలలో అగ్ర నటులైన నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఘట్టమనేని కృష్ణ, చిరంజీవి సరసన హాస్య, ప్రతినాయక, సహాయ మొదలైన విభిన్న పాత్రలు పోషించాడు. ఒక చిత్రంలో కథానాయకునిగా కూడా నటించాడు.

నూతన్ ప్రసాద్ సైతాన్గా నటించిన రాజాధిరాజు చిత్రముతో ఈయన నట జీవితము తారాస్థాయికి చేరుకొన్నది. 1984లో సుందరి సుబ్బారావు చిత్రంలో నటనకు ఆయనకు నంది పురస్కారం లభించింది. 2005లో ఎన్టీఆర్ పురస్కారం లభించింది. తన 365వ సినిమా 'బామ్మమాట బంగారుబాట' చిత్రీకరణ సమయంలో జరిగిన ప్రమాదంలో గాయపడి కొంతకాలం నటజీవితామనికి దూరంగా ఉన్నా తిరిగి కోలుకుని నటించడం మొదలెట్టి, 112 సినిమాలలో నటించాడు. కాళ్ళు అచేతనావస్థలో ఉండిపోయిన కారణంగా పరిమితమైన పాత్రలనే పోషించగలిగాడు. 'దేశం చాలా క్లిష్టపరిస్థితిలో ఉంది' 'నూటొక్క జిల్లాల అందగాడిని' అనే డైలాగులు ప్రేక్షకాదరణ పొందాయి. ఎన్ని వైవిధ్యమైన పాత్రలు, ఏ ప్రాత పోషించినా ప్రాణం పోసేవాడు. ముఖ్యంగా ప్రసాద్‌లో ధారణశక్తి గొప్పది. ఎంత పెద్ద డైలాగ్ చెప్పినా ఒకే టేక్‌లో 1200 అడుగులు షాట్ ఒకే చేసి ఆ రోజుల్లో సంచలనం సృష్టించాడు. అప్పటికీ ప్రసాద్ కొత్త తరం నటుడే అయినా పాతతరం పోకడల్ని తూ.చ. తప్పకుండా అనుసరించేవాడు. దర్శకుల మనోభావాలను అర్థం చేసుకొని ఎంతటి క్లిష్టమైనా సన్నివేశానికైనా జవసత్వాలు నింపి ఆ సన్నివేశాన్ని పండించేవాడు. అందరిలో కలుపుగోలు తనంగా వుంటూ ముఖ్యంగా సంభాషణల్లో తనలో ఉన్న నటుడ్ని ఆవిష్కరించేవాడు ప్రసాద్ దాదాపు 365 సినిమాల్లో నటించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

కొద్ది రోజులు రవీంద్ర భారతికి ఇన్‌ఛార్జ్ గా ఉన్నాడు. వ్యక్తిగతంగా తెలుగుదేశం పార్టీ అభిమాని.

– పేరు తెచ్చిన సంభాషణలు :

"అసలే దేశం చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉందిప్పుడు" (పట్నంబివచ్చినబిపతివ్రతలు)

"గెట్ ఔట్... అవుట్ ఆఫ్ ఇండియా" (హీరో)

దేవుడో.. దేవుడా (పిచ్చిపంతులు)

"శిశువా...!" (రాజాధిరాజు)

"నూటొక్క జిల్లాల అందగాణ్ణి...!" (చలి చీమలు)

"ఫాదరే...!" (అడవి దొంగ)

"నాన్నాయ్...!"(బొబ్బిలి?బ్రహ్మన్న)

– చిత్ర సమాహారం

నేరము – శిక్ష (2009)
9 నెలలు (2001)
ఆవారాగాడు (2000)
ఆవారాగాడు (1998)
మాస్టర్ (1997)
బిగ్ బాస్ (1995)
ఘరానా బుల్లోడు (1995)
తాజ్ మహల్ (1995)
కర్తవ్యం (1991) .... (ఎ.ఎస్.పి. రామమోహనరావు)
బామ్మమాట బంగారుబాట (1990)
రుద్రనేత్ర (1989)
విజయ్ (1989)
చలాకీ మొగుడు చాదస్తపు పెళ్లాం (1989)
ఆదర్శవంతుడు (1989)
యుద్ధభూమి (1988)
త్రినేత్రుడు (1988)
ఖైదీ నెం.786 (1988)
ఆఖరి పోరాటం (1988)
చిన్నోడు పెద్దోడు (1988)
చూపులు కలసిన శుభవేళ (1988) (నాగలింగం)
దొంగ కోళ్ళు (1988)
ఘాయల్ షేరినీ (1988)
కానూన్ కీ హథకడీ (1988)
అహ! నా పెళ్ళంట! (1987 సినిమా) (1987)
నాకూ పెళ్ళాం కావాలి (1987)
ప్రెసిడెంటు గారి అబ్బాయి (1987)
సంసారం ఒక చదరంగం (1987)
శాంతినివాసం (1986)
వేట (1986)
కిరాతకుడు (1986) .... %ధీఖఎఎ
కారు దిద్దిన కాపురం (1986)
కృష్ణ గారడీ (1986)
అనసూయమ్మ గారి అల్లుడు (1986)
విజేత (1985) .... (నారాయణరావు, నరసింహరావు రెండవ కొడుకు)
అడవి దొంగ (1985)
ఒక రాధ ఇద్దరు కృష్ణులు (1985)
రక్త సింధూరం (1985)... (దామోదరం)
చిరంజీవి (1985)
దొంగ (1985)
చట్టంతో పోరాటం (1985)... (జైలర్ హిట్లర్ శర్మ)
ముచ్చటగా ముగ్గురు (1985)
రుస్తుం (1984)
ఇంటిగుట్టు (1984)
మహానగరంలో మాయగాడు (1984)
రోజులు మారాయి (1984)
గూండా (1984)
బొబ్బిలి బ్రహ్మన్న (1984)
శ్రీవారికి ప్రేమలేఖ (1984)... (భాస్కరం)
ప్రేమజ్వాల (1983)
మంత్రిగారి వియ్యంకుడు (1983)
ఖైదీ (1983)... (మునసబు)
మగ మహారాజు (1983)
ఆడవాళ్లే అలిగితే (1983)
పట్నం వచ్చిన పతివ్రతలు (1982)
కోరుకున్న మొగుడు (1982)
కదలివచ్చిన కనకదుర్గ (1982)
ఇల్లంతా సందడి (1982)
ఇంద్రుడు చంద్రుడు (1982)
గడసరి అత్త సొగసరి కోడలు (1981)
అమ్మాయికి మొగుడు మామకు యముడు (1980)
తాతయ్య ప్రేమలీలలు (1980)
రాజాధిరాజు (1980)... (సైతాన్)
ఇంటింటి రామాయణం (1979)
ప్రెసిడెంట్ పేరమ్మ (1979)
నా ఇల్లు నా వాళ్ళు (1979)
సమాజానికి సవాల్ (1979)... (నిలన్)
ప్రాణం ఖరీదు (1978)... (కరణం బుల్లబ్బాయి)
ముత్యాల ముగ్గు (1975)... (కృష్ణ – నిత్య పెళ్ళికొడుకు)
అందాల రాముడు (1973)... (గిరిబాబు)

– పురస్కారాలు

నంది ఉత్తమ ప్రతినాయకుడు
నంది ఉత్తమ సహాయనటుడు
సీరియళ్ళుజి
నాన్న (జెమిని టివి)

– మరణం : మార్చి 30, 2011 బుధవారం హైదరాబాదులో అనారోగ్యంతో కన్నుమూశాడు.

## ప్రస్తుతం కార్తీక్ దండుతో పాన్ ఇండియా సినిమా

అక్కినేని వారసులు నాగ చైతన్య, అఖిల్.. పెద్ద దర్శకులతో ఎందుకు సినిమాలు చేయడం లేదనే ప్రశ్నకు ఎట్టకేలకు సమాధానం దొరికింది. ఈ విషయంపై సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చకు, ఊహాగానాలకు నాగ చైతన్య స్వయంగా ఫుల్‌స్టాప్ పెట్టారు. తండ్రి నాగార్జున అండ ఉన్నప్పటికీ, స్వతంత్రంగా ఎదగాలనే ఉద్దేశంతోనే తాము ఆచితూచి అడుగులు వేస్తున్నామని స్పష్టం చేశారు.

ఈ విషయంపై చైతన్య మాట్లాడుతూ.. "నాన్న (నాగార్జున) తలుచుకుంటే ఏ డైరెక్టర్‌తోనైనా నేను సినిమా చేసేలా క్షణాల్లో సెట్ చేయగలరు. చాలాసార్లు నన్ను అడిగారు కూడా. ఎవరితోనైనా మాట్లాడాలా? అని ఆరా తీసేవారు. ఆయన స్టూడియో నుంచి ఒక్క ఫోన్ కాల్ వెళ్తే చాలు. కానీ, ఆయన సహకారంతో నటుడిగా వచ్చాక కూడా ప్రతీదానికి ఆయనపైనే ఆధారపడితే మేం సాధించేది ఏముంటుంది? అందుకే సొంతంగా ఎదగాలనుకుంటున్నాం" అని అన్నారు. ఈ విషయంలో నాగార్జునను తప్పుగా అనుకోవద్దని, తమ ఎదుగుదలను కోరుకునే తండ్రిగా ఆయన ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని చైతన్య పేర్కొన్నారు. ఆయన మాటలతో అక్కినేని సోదరులు స్టార్ డైరెక్టర్లతో పనిచేయకపోవడానికి కారణం అవకాశాలు లేకపోవడం కాదని, అది వారి వ్యక్తిగత నిర్ణయమని స్పష్టమైంది. ప్రస్తుతం నాగ చైతన్య.. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో 'వృషకర్మ' అనే మైథలాజికల్ థ్రిల్లర్ చేస్తున్నారు. వచ్చే ఏడాది ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఇటీవల ఆయన నటించిన 'తండేల్' మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. మరోవైపు అఖిల్ కూడా తన కెరీర్‌ను విభిన్నమైన కథలతో ముందుకు తీసుకెళు ్తన్నారు.





## రాజమ్మకు జన్మదిన శుభాకాంక్షలు
### -దర్శకుడు సాయికిరణ్ అడివి



హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 04 : డిసెంబర్ 4వ తేదీన పుట్టిన రోజు జరుపుకుంటున్న సినీ నటి రేణుదేశాయ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అని సినీ దర్శకుడు సాయికిరణ్ అడివి అన్నారు. తాను నూతనంగా నిర్మించబోయే పదహారు రోజుల పండుగ చిత్రంలో రాజమ్మ పాత్రలో రేణుదేశాయ్ నటించనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె పుట్టిన రోజు వేడుకలు దర్శకుడు సాయికిరణ్ అడివి ఆఫీస్ లో ఘనంగా నిర్వహించారు. పుట్టిన రోజు కేకును కట్ చేసి దర్శకుడు సాయికిరణ్ అడివి హీరో సాయి కృష్ణ దమ్మలపాటికి తినిపించారు. అనంతరం చిత్ర సాంకేతిక బృందం సోషల్ మీడియా వేదికగా పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రాథా పిక్చర్స్, సాయి సినీ చిత్ర సంయుక్త బ్యానర్లపై సురేష్ కుమార్ దేవత, హరితా దుద్దుకూరు, ప్రతిభా అడివి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ద్వారా నిర్మాత, నటుడు దమ్మలపాటి శ్రీనివాసరావు తనయుడు సాయి కృష్ణ హీరోగా పరిచయం అవుతున్నాడు. పదహారు రోజుల పండుగ చిత్ర బృందం తరపున రాజమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.









Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com